మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, గురువారం 03-09-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 308 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మహానేతకు ఘన నివాళి

### వైఎస్సార్‌కు కుటుంబసభ్యుల నివాళులు

కడప (ఇడుపలపాయ) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతిని పురస్కరించుకుని ఇడుపులపాయకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి [తరువాయి 2లో..

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 11వ వర్ధంతి పురస్కరించుకుని వైఎస్సార్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు ఘన నివాళులు

## 'మిషన్ కర్మయోగి'కి మోదీ కేబినెట్ ఆమోదం

### - సివిల్ సర్వీసుల్లో భారీ ప్రక్షాళన

న్యూఢిల్లీ : మిషన్ కర్మయోగి పేరిట సివిల్ సర్వీసుల ప్రక్షాళనకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ మీడియాకు వివరించారు.

సివిల్ సర్వీసుల సామర్థ్య పెంపు కోసం జాతీయ కార్యక్రమంగా మిషన్ కర్మయోగిని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి జవదేకర్ చెప్పారు. సివిల్స్ అధికారులు మరింత సృజనాత్మకంగా, నిర్మాణాత్మకంగా, చురుకుగా, పారదర్శకంగా పనిచేసేలా వాళ్లను తీర్చిదిద్దే లక్ష్యంతో మిషన్ కర్మయోగిని ప్రారంభిస్తున్నామని చెప్పారు. అధికారులు మరింత ఉత్తేజంగా, సాంకేతిక అంశాలపై పట్టు సాధించేలా ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. ప్రపంచంలో అత్యంత మెరుగైన విధానాలను అవలంభించడంతోపాటు భారత సంస్కృతి, విధానాలకు అనుగుణంగానూ అధికారులు తమ విధానాలను మెరుగుపర్చుకునేందుకు మిషన్ కర్మయోగి ఉపకరిస్తుందని జవదేకర్ అన్నారు.

మిషన్ కర్మయోగితోపాటు జమ్ముకశ్మీర్ అధికార భాషల బిల్లును కూడా కేంద్ర కేబినెట్ ఆమోదించింది. జమ్ముకాశ్మీర్ లో అధికార భాషలుగా ఉర్దూ, కశ్మీర్, డోగ్రీ, హిందీ, ఇంగ్లీష్ భాషలుగా ఉండనున్నాయి. మరోవైపు జపాన్, ఫిన్‌లాండ్, డెన్మార్క్‌లతో వరుసగా జౌళి శాఖ, గనులు, పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వ శాఖల ప్రతిపాదిత మూడు ఎంఓయూలకు కేబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి జవదేకర్ తెలిపారు.

## 18-44 మధ్య వయస్సు వారిపైనే కొవిడ్ ప్రభావం ఎక్కువ!

న్యూఢిల్లీ : కొవిడ్-19.. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న ఈ మహమ్మారి మన దేశంలో 18-44 మధ్యవయస్సు వారిపైనే ఎక్కువ ప్రభావం చూపుతోంది. ఇప్పటివరకూ నమోదైన కేసుల్లో 54 శాతం అంటే సగానికంటే ఎక్కువ ఈ మధ్యవయస్సువారే ఉన్నారు. కాగా, 51 శాతం మరణాలు 60, అంతకంటే ఎక్కువ వయస్సువారిలో సంభవించాయి.

ఈ వివరాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. కొవిడ్-19 కేసుల విశ్లేషణ, వయస్సు ఆధారంగా మరణాలను ప్రకటించింది. 45-60 ఏళ్ల వయస్సువారిలో 36 శాతం, 26-44 మధ్య వయస్సు వారిలో 11 శాతం మరణాలు నమోదయ్యాయని వివరించింది. కాగా, 18-25 ఏళ్ల మధ్య వయస్సు, 17 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు ఒకశాతం మంది మాత్రమే ఈ మహమ్మారి వల్ల ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది.

# జోహార్ వైఎస్సార్

### ప్రజల గుండెల్లో అలాగే నిలిచిపోవటానికి కారణం ఆయన చేసిన మంచి పనులు

### వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్వర్గీయులై 11 ఏళ్లు పూర్తయినా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో అలాగే నిలిచిపోవటానికి కారణం ఆయన చేసిన మంచి కార్యక్రమాలేనని వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి వ్యాఖ్యానించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవడమే మహానేత వైఎస్సార్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. బుధవారం మద్దిలపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ 11వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి, ఎంపీలు ఎంవీవీ, మాధవి, ఎమ్మెల్యే అదీప్ రాజ్, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల, రెహ్మాన్, మల్ల విజయ ప్రసాద్, టైనాల విజయ్ కుమార్, కుంభ రవిబాబు, చింతలపూడి వెంకట రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డితో [తరువాయి 8లో..

## గోదావరికి మళ్లీ పెరిగిన ఉధృతి

భద్రాచలం: శాంతించినట్లే కనిపించిన గోదావరికి వరద మళ్లీ పోటెత్తుతోంది. ప్రాణహితకు ప్రవాహ ఉధృతితో కాళేశ్వరం బ్యారీజీల నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు నిండుగా ప్రవహిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం ఘాట్ వద్ద 12.27 మీటర్ల మేర ప్రవాహం ఉంది. మొదటి స్థాయి ప్రమాద హెచ్చరిక దాటి ఉభయ నదులు ప్రవహిస్తున్నాయి. భారీ వరదతో కాళేశ్వరం వద్ద పూజలు, పుణ్యస్నానాలు నిలిపివేశారు. తీర ప్రాంతంలోకి ఎవరినీ రానివ్వకుండా భారీ గేట్లు ఏర్పాటు చేసి పోలీసులు ఆంక్షలు విధించారు.

### రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల్లో

## ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

అమరావతి : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తహశీల్దార్ కార్యాలయాలే లక్ష్యంగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయంలో సోదాలు చేసిన అధికారులు.. తహశీల్దార్ చంద్రశేఖర్ కారులో రూ.రెండు లక్షలు, డిప్యూటీ తహశీల్దార్ కారులో రూ.లక్ష స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని అదుపులోకి తీసుకొని. [తరువాయి 2లో..

# ఎదురులేని జననేత వైయస్..

### - ఆయన స్ఫూర్తిని చాటుతున్నది సీఎం జగన్ - వైయస్ కి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

అమరావతి : దేశ రాజకీయ చరిత్రలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎదురులేని జననేతగా నిలిచారని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవన్యూశాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన బుధవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 11వ వర్ధంతిని పురస్కరించుకుని తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసాధారణమైన ప్రజాభిమానం వైఎస్ రాజశేఖరరెడ్డికి సొంతమని అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనీ, వినీ ఎరుగని విధంగా ఆయన మృతిని జీర్ణించుకోలేక 675 మంది ప్రాణాలొదిలారంటే జన హృదయ నేతకు ప్రజల గుండెల్లో ఎంతటి స్థానం ఉందో తెలుస్తుందన్నారు. ఆయన చరితార్థునిగా మిగిలారని చెప్పారు. ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే ఈ రాష్ట్రంలో ఆ తర్వాత వచ్చిన సీఎం కు, దేశంలోని పలు [తరువాయి 2లో..

ప్రజా నాయకుడు, ఆంధ్రుల ఆరాధ్య నేత స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌లిరెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద కేంద్ర మాజీ మంత్రి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా.కిల్లి కృపారాణి ఘనంగా నివాళులు అర్పించి, రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను, ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను కొనియాడారు. అనంతరం ఏడు రోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావుతో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డా.కిల్లి రామ్మోహనరావు, సూరిబాబు, మామిడి శ్రీకాంత్, చౌదరి సతీష్, కామేశ్వరి, పలువురు నేతలు, కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

## 49వ వార్డులో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మురళీనగర్ : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 11 వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల 49 వ వార్డ్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అబ్యర్థి అల్లు శంకరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు , రాష్ట్ర కార్యదర్సులు రొంగలి జగన్నాధం, చొక్కాకుల వెంకట రావు , పాల్గొని వారి చేతులు మీదుగా పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం వైఎస్సార్



మధురవాడ : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళామందిరంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు, వక్తలు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పిళ్లా కృష్ణంనాయుడు, కుడితి రామారావు,

జగుపిల్లి నరేష్, అల్లాడ లింగేశ్వరరావు, పిళ్లా అప్పన్న, పీస రామారావు, పోతిన రాంబాబు, పిళ్లా అప్పారావు, పిళ్లా వెంకటరమణ , పోతిన అనిల్, పిళ్లా శ్రీను, గుజ్జారి రాజు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ ఉత్తర కార్యాలయంలో

## మహానేత వైస్సార్ కు ఘననివాళి

సీతమ్మధార : మాజి ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 11 వర్ధంతి సందర్భంగా సీతమ్మధార బలయ్యశాస్త్రి లే అవుట్ లో గల ఉత్తర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అద్వర్యం లో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్సులు రొంగలి జగన్నాధం, చొక్కాకుల వెంకట రావు, మాజి శాసన సభ్యులు తైనాల విజయ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశంలో ఆదర్శంగా నిలిచి అందరి మనసుల లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. మళ్ళీ ఆయన తనయుడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అదే స్ఫూర్తితో అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేసి ఇచ్చిన హామీల లో 90 శాతం అమలు చేయటమే కాకుండా ఇంకా కొత్త పథకాల ను ప్రవేశ పెట్టి చరిత్ర సృష్టించా రన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్ అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్స్ 2 హెల్ప్ ఆధ్వర్యంలో

### నిత్యావసర వస్తువులు, భోజనం పంపిణీ

మధురవాడ : ప్రముఖ వ్యాపారవేత్త నక్క శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా హ్యాండ్స్2హెల్ప్ ద్వారా వృద్ధులకు మరియు నిరశ్రయులకు నిత్యవసర వస్తువులను,స్థానిక కృప సాధన బాలల సంరక్షణ కేంద్రలోని పిల్లలకు మధ్యహ్న భోజనాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజును హ్యాండ్స్2హెల్ప్ సేవ కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం మానసిక ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా హ్యాండ్స్2హెల్ప్ సభ్యులను అభినందించారు. హ్యాండ్స్2హెల్ప్ తరుపున చిన్ని వెంకట్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉంగరాల సతీష్,బైపిల్లి చిట్టి బాబు, గంటా సంతోష్, సతివాడ అశోక్ దేవా, ఆర్.డి.వి బాబు,పిట్ట సంతోష్, గుంటుబోయిన పుర్ణ,బైపిల్లి వరప్రసాద్, సంజీవ్,ఎల్లారావు, తేజ,శెన్న వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

మధురవాడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్.రాజశేఖరరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా 5వ వార్డు పరిధిలో మారికివలస జె.ఎన్. ఎన్.యు.ఆర్.ఎమ్. కాలనీలో వైసీపీ యువ నాయకులు తోట నరేంద్ర, ఉప్పాడ శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా వైసీపీ పార్లమెంట్ సెక్రటరీ జె.ఎస్.రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులూ స్వర్గీయ వైఎస్సార్ ను కొనియాడారు. ఈ కార్య క్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కొల్లూరు నారాయణమూర్తి, నీలాపు అంజలి, కానూరి వెంకటరమణ, కాకి నాగేశ్వరావు, శ్రీనివాస నాయుడు(రాజాం), దుప్పలపూడి భాస్కరరావు, వేగూరు హేమంత్, దుబాయ్ శీను, ఎచ్చర్ల వర్మ, బైరెడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప నాయకున్ని కోల్పోయాం

### - వరం మృతిపట్ల డిప్యూటీ సీఎం కృష్ణదాస్ దిగ్భ్రాంతి

శ్రీకాకుళం : సీనియర్ రాజకీయ నాయకులు, శ్రీకా కుళం మున్సిపల్ మాజీ ఛైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త అంధవరపు వరాహ నరసింహం (వరం) శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో శాశ్వత ముద్రవేశారని, ఆయన ఇక లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నా మని ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వరం మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వరం జిల్లా రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో శ్రీకాకుళం మున్సిపాలిటీకి కాంగ్రెస్ నుంచి ఛైర్పర్సన్ గా ఎన్నికైన ఘనత ఆయనదన్నారు. ఇలా ఒక సారి కాదు రెండు సార్లు ఆయన మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారని, ఒక సారి తనకుమార్తెను కూడా మున్సిప ల్ ఛైర్పర్సన్ చేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో తలమునకలై ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వ్యాపారవేత్తగా ఎదిగారని అన్నారు. ఆయన హస్తవాసి మంచిదని, ఆయన చేతుల మీదుగా ఏ ప్రారంభో త్సవం జరిగినా ఇక తమ వ్యాపారానికి తిరుగుండదని ప్రతి ఒక్కరూ భావిస్తారంటే ఆయనది ఎంత మంచి మనస్తత్వమో గ్రహించాలన్నారు. వేలసంఖ్యలో వ్యాపారాలకు ఆయనే ప్రారంభోత్సవాలు చేశారని తెలిపారు. ఆయన ఎందరో రాజకీయ ప్రముఖులకు సన్నిహితులని మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి తదితరులతో పాటు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య తదితర ముఖ్యమంత్రులందరికీ అత్యంత సన్నిహితునిగా ఉండేవారన్నారు. తన సోదరుడు ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నుంచి శాసనసభ్యునిగా పోటీచేసి తొలిసారి విజయం సాధించడానికి వరం అనుసరించిన రాజకీయ వ్యూహాలు ఎంతో సునిశితమైనవని చెప్పారు. వరం సహకారాన్ని ఈ విషయంలో ఏనాటికీ మర్చిపోలేమన్నారు. కళింగ కోమట్ల సంక్షేమానికి వరం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. వారిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్పించడానికి నిర్విరామ కృషి చేసిన వరం అనుకున్నది సాధించారని అన్నారు. ఆయనకు సముచితమైన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావిస్తున్న తరుణంలోనే ఇలా భౌతికంగా దూరం కావడం ఎంతో దిగ్భ్రాంతిని కలిగిస్తోందని తెలిపారు. రెండు రోజుల కిందటే వారి కుమారులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని ఇంతలోనే ఇలా జరిగిందని అన్నారు. ఆయన పార్టీకోసం, ప్రజల కోసం, కళింగ కోమట్ల సంక్షేమం కోసం చేసిన సేవలు ఎవరూ ఎప్పటికీ మర్చిపోలేరని,వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని ధర్మాన కృష్ణదాస్ ఆ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మహానేతకు ఘన నివాళి

బుధవారం ఉదయం 8.50 గంటలకు డాక్టర్ వైయస్సార్ ఘాట్ వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు వైయస్ విజయమ్మ, వైయస్ భారతి, ముఖ్యమంత్రి మామగారు డా.ఇ సి.గంగిరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, వారి కుటుంబసభ్యులు, ఇతరులు అందరూ ఘాట్ వద్ద ప్రార్థనలు చేశారు.

కోవిడ్ నేపథ్యంలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సహా ప్రతి ఒక్కరికి హ్యాండ్స్ శానిటేషన్, థర్మల్ స్క్రీనింగ్ చేశారు. సామాజిక దూరం పాటిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు వైయస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి అంజద్ భాష, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సి. శ్రీనివాస వేణు గోపాల కృష్ణ, ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, తితిదే చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ఎంఎల్సీలు వెన్నుపూస గోపాల్ రెడ్డి, జకియా ఖానం, ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్, ఎస్పీ కె.కె.ఎన్.అన్బురాజన్, జాయింట్ కలెక్టర్లు ఎం.గౌతమి, సి.ఎం. సాయికాంత్ వర్మ, సబ్ కలెక్టర్లు పృథ్వి తేజ్, కేతన్ గార్గ్, ట్రైనీ కలెక్టర్ వికాస్ మర్మాట్, ఓఎస్ అనిల్ కుమార్ రెడ్డి తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎదురులేని జననేత వైయస్..

రాష్ట్రాల్లో సీఎం లకు కూడా ఆదర్శాలుగా మారాయన్నారు. వాటిని రకరకాల పేర్లతో అమలుచేస్తున్నా అన్నింటికీ మూలం వైఎస్ రాజశేఖరరెడ్డి అంకురార్పణ చేసిన సంక్షేమ పథకాలే నని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్, వ్యవసాయ రుణాల మాఫీ, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ, పేద పిల్లలకు ఉన్నత విద్యకోసం ఫీజు రీయంబర్స్ మెంట్, ఐదు విడతల్లో ఆరు లక్షల ఎకరాలకు పైగా పేద మహిళలకు భూపంపిణీ, అత్యవసర వైద్యసేవలకు 104,108, జలయజ్ఞం, పావలా వడ్డీ, రైతులకు ఉచిత విద్యుత్ ఇలా ఏది తీసుకున్నా రాజశేఖరరెడ్డి మానవతా హృదయమేమిటో కళ్లముందు కదలాడుతుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వైద్య విజ్ఞాన కళాశాల (రిమ్స్), అంబేద్కర్ విశ్వవిద్యాలయం, వంశధార 2 ఫేజ్ వంటివన్నీ ఆయన అందించిన వరాలని చెప్పారు. ఆయన హయాంలో రెండు పర్యాయాలు కాంగ్రెస్ శాసనసభ్యునిగా తాను గెలుపొందడం మరచిపోలేని అనుభూతి అన్నారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు మాత్రమే కాదని ఈ రాష్ట్రానికే ఎంతో దురదృష్టకరమైన అంశమని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వారసునిగా ఆయన అడుగుజాడల్లో ఆయనకన్నా మరింత ముందుకు సాగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం...అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అతి తక్కువ కాలంలోనే ప్రగతి, సంక్షేమం వంటి అంశాల్లో 'ది బెస్ట్' గా మూడో స్థానంలో వైఎస్ జగన్ నిలిచారని అన్నారు. రాజకీయ విశ్లేషకులు, నిపుణుల అంచనాలను బట్టి భవిష్యత్ లో జాతీయ రాజకీయాల్లో జగన్ కీలకంగా మారనున్నారని, క్రియాశీలక పాత్రని నిర్వహిస్తారని తెలుస్తోందని ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ వివరించారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయం చరిత్ర సృష్టించనున్నదన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల్లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

విచారించారు. అదేవిధంగా అనంతపురం జిల్లా కూడేరు తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. పలు దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించి భూ రికార్డులకు సంబంధించి కంప్యూటర్ ఆపరేటర్‌ను ప్రశ్నించారు. విశాఖ జిల్లా కశింకోట, విజయనగరం జిల్లా బలిజిపేట,శ్రీకాకుళం జిల్లా సంతకవిటి,కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు రెవెన్యూ కార్యాయాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అవినీతి అధికారుల గుండెల్లో మళ్ళీ పరుగులు పెట్టిస్తున్న ఏసీబీ

## శ్రీవారి సేవలో అచ్చెన్నాయుడు

తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న అచ్చెన్నకు తితిదే అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఈఎస్ఐ మందుల కొనుగోళ్లకు సంబంధించిన ఆరోపణలపై జూన్ 12న అచ్చెన్నాయుడిని అనిశా అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏసీబీ అదుపులో ఉన్నప్పుడు అచ్చెన్న ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స చేశారు. ఈ క్రమంలో అచ్చెన్న కరోనా బారిన పడ్డారు. అనంతరం ఐదు రోజుల క్రితం అచ్చెన్నకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# అత్యంత ఘనంగా దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 11వ వర్ధంతి వేడుకలు

## వైఎస్ఆర్ విగ్రహానికి వాడ వాడలా ఘన నివాళులు

### బీచ్‌రోడ్ లో...

విశాఖపట్నం : మహానేత మాజీ మఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్థంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బుధవారం ఇక్కడ బీచ్ రోడ్‌లో వున్న వైఎస్ ఆర్ విగ్రహానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూర్తి స్థాయిలో కృషి చేశారని కొనియాడారు. పేదల పక్షపాతిగా నిలచారని నిరంతరం వారి కోసమే ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత వైస్సార్ కే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో 44 వార్డుకు చెందిన జ్ఞానాపురం వైఎస్సార్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మురళీ, చరణ్, ఫ్రాన్సీస్ సునీల్ మరియదాసు తదిరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ భీమిలి జోన్ వై సి పి 3 వ వార్డు అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖ రావు పాత బస్సు స్టాండ్ వద్ద వున్న వై ఎ స్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, చిన్న బజార్ జంక్షన్ లో ఉన్నటువంటి రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు తదు పరి పెద్దబజార్, చిన్న బజార్ లో ఉన్నటువంటి కూరగాయల దుకాణాలు, మాంసం, చేపలు వ్యాపారులకు అల్పాహారం ఏర్పాటు చేసారు. అనం తరం నాయుకులు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు వై ఎస్ రాజశేఖర రెడ్డి అని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ని అభివృద్ధి పథంలో తీసుకొని రావటానికి శాయశక్తులా కృషి చేసి అభివృద్ధి పథంలో నడిపించే వాడని రైతులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఒక్కరు లబ్ధి చేకూర్చేలా చూశారని ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఒక్కరు కు వైద్యం అందేలా చూశారని, ప్రాజెక్టును ఏర్పాటు చేసి నీటిని వృధా చేయకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతులకు పంట లకు నీరు అందజేయటం, ఉచిత విద్యుత్ ఇచ్చిన మహనేత అని జిల్లాల పట్టణాల గ్రామాలకు త్రాగునీరు అందిం చడంతో పాటు ఫీజు రీయింబర్స్మెంట్, 108 వాహనాలను ప్రజల అవసరాలకు ఏర్పాటు చేసిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగ రావు ,బీసీ సెల్ అధ్యక్షుడు వాసుపల్లి కొండబాబు ,మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, అప్పికొండ అప్పలనాయుడు, కోండ్రు రామ సూరప్పడు, వాసుపల్లి ఎల్లాజీ (రంగ), ఆర్.ప్రభాకర్ నాయుడు, సి.హెచ్.గౌరి నాయుడు, బాకి రమణారెడి, ఎ.సూర్య ప్రకాశరావు, కర్రోతు రమణబాబు ,దారపు గౌరీ తదితరులు పాల్గొన్నారు.

### జివియంసి 1వవార్డులో...

భీమునిపట్నం : మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎ స్ రాజశేఖరరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా బుధవారం భీమిలీ జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థిని అక్కరమాని పద్మావతి రాము నాయుడు ఆధ్వర్యంలో తగరపు వలస మరియు బంగ్లామెట్ట లో మహానేత విగ్రహాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కర మాని పద్మావతి రామునాయుడు మాట్లాడుతూ మహానేత డాక్టర్ వై.యెస్ రాజ శేఖరరెడ్డి భౌతికంగా మన మధ్య దూరమై 11 సంవత్స రాలు అయిన ప్రతి పేద ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా కొలువై ఉన్నా రని కొనియాడారు. ఈ కార్య క్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లు ఉప్పాడ నాగేశ్వర రావు, జీ.వి రమణ, కొప్పుల.రమేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు బింగి హరికిరణ్ రెడ్డి, మహిళ అధ్యక్షరాలు జీరు.సుజాత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి. విజయ కుమార్ సీనియర్ నాయకులు అక్కర మాని చిన్నబాబు, వెంపాడ. వెంకట రమణ, రొక్కం.శ్రీను, జీరు పద్మ, మజ్జి. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### సబ్బవరంలో...

పేదల పెన్నిధి వైయస్ రాజశేఖర్రెడ్డి అని అదీప్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్నవైయస్ రాజశేఖర్ విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే అదీప్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యేఅదీప్ రాజు మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధి అన్నారు ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసి రాజశేఖర్రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలే కాకుండా ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజ లంతా ఆయనను స్మరించు కోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో వనం అచ్చం నాయుడు, తుంపాల అప్పారావు, గొర్లి అచ్చెం నాయుడు, కర్రి బాబు, వడ్డాది అప్పలరాజు బయలుపూడి దేవుడుబాబు, సబ్బవరపు సత్యనారాయణ బుజ్జి, బాలకృష్ణ, వైసిపి నాయకురాలు బంతికోల పద్మావతి వైసిపి వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆలంఖాన్‌పల్లి వైఎస్ఆర్ సర్కిల్ వద్ద...

కడప : దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి11వ వర్ధంతిని పురస్కరించుకుని నగర పరిధిలోని ఆలంఖాన్ పల్లి.. వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్ భారీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) ధర్మ చంద్రారెడ్డి, కడప నగర పాలక కమీషనర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.

### అడ్డూరు లో....

చోడవరం : మండలంలోని పలు గ్రామాల్లో వైయస్ రాజ శేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. అడ్డూరు గ్రామంలో స్థానిక వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు, సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి సిమ్మి నాయుడు చేతుల మీదగా పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగిరెడ్డి సత్యనారాయణ, బి రమేష్, పాల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి దేముడుబాబు, వై రమణ, కే సత్యనారాయణ, కె స్వామి నాయుడు, బి.శ్రీను, వై.పోతి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అంబేరుపురం గ్రామంలో ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి నాగ దుర్గ గోవిందా, శరగడం నాగేశ్వరరావు, పి వెంకట రమణ, దాడి ఆది బాబు పార్టీ నాయకులు తదితరులు పాల్గొ న్నారు. గజపతి నగరం గ్రామంలో మాజీ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### మాధవధారలో.... సనపల నారాయణస్వామి ఆధ్వర్యంలో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు దివంగత నేత డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి '11వ వర్ధంతి' సందర్భంగా 'శ్రీ సింహాద్రి అప్పన్న సమైఖ్య వారు' సనపల నారాయణస్వామి ఆధ్వ ర్యంలో శ్రీముఖ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో డా.రాజశేఖర్‌ని స్మరిస్తూ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రాయూనివర్శిటీ ప్రొఫెసర్ డా.పి.అర్జున్ (ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, ప్రఫిషర్స్ వెల్ఫేర్ అసోసియేయషన్ అధ్యక్షులు) మరియు శ్రీ ముఖ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ దస్తగిరి, జివియంసి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం.రమణ, వైఎస్.జగన్ పాదయాత్ర ఇన్‌ఛార్జి ఎం.ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గురించి ప్రొఫెసర్ అర్జున్ మాట్లాడుతూ పిల్లలకు రాజశేఖర్‌రెడ్డి క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతను తెలియ పరిచారు. తాను ముఖ్యమంత్రి అయిన తరు వాత పేద పిల్లలకు ఉచిత విద్య, ఫీజు రీయంబర్స్‌మెంట్ అమలు చేశారు. ఆయన 11వ వర్ధంతిని శ్రీ సింహాద్రి అప్పన్న సమైఖ్య వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్కూల్ ప్రిన్సిపాల్ అరుణకుమారి, బి.షణ్ముఖరావు, ఎన్.రవీంద్రకుమార్, ఎస్.రవి కుమార్, ఎస్.రమేష్, కె.వెంకటరమణ, పి.రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పరవాడలో....

పరవాడ : పరవాడ మండలము గౌతు లచ్చన్న జంక్షన్ వద్ద బుధ వారము దివంగత మాజు ముఖ్య మంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి అంగరంఘ వైభవంగా జరిగింది. ముందుగా వైయస్ అర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు గొర్లి గోపి, గొర్లి ఎరుకు నాయుడు,బొద్దపు చిన్నారావు, మెడిశెట్టి వెంకటరావు, గొర్లి రామారావు,పైల అప్పారావు, రొంగలి నాయుడు, బొద్దపు వెంకటరమణ, రాజబాబు, బోండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### 34వవార్డు లో....

34వవార్డ్ లో మన ప్రియతమ నాయకులు, జననేత, గౌరవనీయులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు డా..వై.యస్. రాజశేఖర్ రెడ్డి 11వ.వర్ధంతి కార్య క్రమం 34వ.డివిజన్ అధ్యక్షులు తోట పద్మావతి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమమును పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు (బెడ్ సిట్స్) పంపిణీ చేయడమైనది,పై కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మరియు మహిళల కార్యకర్తలు, పార్టీ సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

### దేవరాపల్లిలో....

దేవరాపల్లి : దివంగత ముఖ్యమంత్రి వై ఎస్. రాజశేఖరరెడ్డి 11వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళిలు అర్పించారు. మండలంలో కొత్తపెంట, కలిగొట్ల గ్రామలలో వై ఎస్ ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అంటూ నినాదాలు చేశారు.

ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ, వైసీపీ నాయకులు కిలపర్తి భాస్కరరావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు పాల్గొని మహానేత రాజశేఖరరెడ్డికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కలిగట్ల మాజీ సర్పంచ్ గొర్రె పోటు సుధారాణి, వరదపురెడ్డి లలితా నాయుడు మాజీ ఎంపిటిసి గునూరు కొండ బాబు, కొత్తపెంటలో మాజీ సర్పంచ్ రొంగలి శంకరరావు, నీలిమా వెంకటరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతు రాము, రుత్తల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


**ఉత్తర రైల్వే**

ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్లు ఆహ్వానం

టెండరు ప్రకటన నెం.21/2020-2021 తేది : 01.09.2020

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజరు, ఉత్తర రైల్వే, న్యూఢిల్లీ-110001 వారు క్రింది ఐటమ్‌లు సరఫరాకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఇ-టెండర్లు కోరుచున్నారు.

| క్ర. సంఖ్య | టెండరు నెం. | సంక్షిప్త వివరణలు | పరిమాణం | గడువు తేది |
|---|---|---|---|---|
| 01 | 15205014 | సైబర్ సెల్ ఏర్పాటు | 01 సెట్ | 21.09.20 |

గమనిక -1. విశ్రేతలు వివరాలకై IREPS వెబ్‌సైటు అనగా www.ireps.gov.in ను చూడగలరు.
2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరింపబడవు

1900/20

వినియోగదారులకు బిరునవ్వుతో సేవలు

# విజయభాను సంపాదకీయం

## ప్రమాదకర పోకడ

'నీకు ఆకలి కాకుండా మందు ఇస్తా.. నీ సద్ది మూట నాకివ్వు' అన్నట్టుగా ఉన్నది మొదటి నుంచి జీఎస్టీ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి. సద్ది మూట గుంజుకున్నది.. ఇప్పుడు ఆకలి తీర్చుకోవడానికి అప్పు తీసుకోమంటున్నది! జీఎస్టీ పేరుతో రాష్ట్రాలు పలు పన్నులను కోల్పోవలిసి వచ్చింది. ఇది రాష్ట్రాల హక్కులకు వ్యతిరేకంగా ఉందనేది కూడా తెలిసిందే. అయినా దేశవ్యాప్తంగా ఏకరూపత ఉండాలనే వాస్తవాన్ని గ్రహించి రాజీ పడవలసి వచ్చింది. రాష్ట్రాలు సమ్మతించినందుకు కేంద్రం తనవంతుగా హామీ ఇచ్చింది. 2016-17ను ప్రాతిపదికగా తీసుకుంటూ వార్షిక పెరుగుదలను 14 శాతంగా గుర్తించి, జీఎస్టీ వసూళ్ళు ఎంత ఉన్నప్పటికీ, 2002 వరకు రాష్ట్రాలకు పరిహారం ఇస్తామని కేంద్రం చట్టరూపకంగా హామీ ఇచ్చింది. ఆ క్రమంలోనే పరిహార సెస్ ఏర్పాటయింది. కేంద్రం ఆ మాట మీద నలబడటం గౌరవప్రదంగా ఉంటుంది.

కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థలో దేశవ్యాప్త సమతుల అభివృద్ధి బాధ్యతను కేంద్రమే తీసుకోవలసి ఉంటుంది. లేదా ఆర్థిక, పాలనాపరమైన వికేంద్రీకరణ జరుగాలి. కానీ కేంద్ర ప్రభుత్వ ధోరణి ఎటూ కాకుండా ఉన్నది. పైకి పాక్షిక సమాఖ్యగా చెప్పుకుంటున్నప్పటికీ, మన దేశంలో ఇప్పటికే పలు వ్యవస్థలు కేంద్రీకృత స్వభావాన్ని కలిగిఉన్నాయి. కీలక సమయంలోనైతే దేశం పూర్తి కేంద్రీకృత లక్షణాన్ని సంతరించుకుంటున్నది. ఇటీవల కరోనా వైరస్ సమస్య ముందు కొచ్చినప్పుడు కేంద్రం చలాయించిన పెత్తనం పరిశీలించదగినది. ఈ నేపథ్యంలో జీఎస్టీ కూడా కేంద్రీకృత వ్యవస్థను బలపరిచేదిగానే ఏర్పడింది. ఈ తిరోగమన విధానం కనబడకుండా ఉండాలంటే కేంద్రం ఉదాత్తంగా వ్యవహరించి సముచిత సంప్రదాయాలను నెలకొల్పాలి.

కేంద్రం అనుసరిస్తున్న విధానం మూలంగా రాష్ట్రాలకు, సమాజానికి హాని కలుగుతుంది. వనరుల సమీకరణ సామర్థ్యాలను కేంద్రం తన వద్ద పెట్టుకుంటున్నది. సామాజిక - ఆర్థిక పరివర్తన బాధ్యత రాష్ట్రాల మీద ఉన్నది. దీని వల్ల క్రమేణ రాష్ట్రాలకు నిధుల కొరత తీవ్రమవుతుంది. జీఎస్టీ రూపకల్పనే సమాఖ్యతత్వాన్ని దెబ్బతీసేదిగా ఉన్నది. దీంతో రాష్ట్రాల వనరుల సేకరణ వ్యవస్థ దెబ్బతింటున్నది. భిన్నత్వం గల మన విశాల దేశంలో ఇప్పుడిప్పుడే వివిధ జాతులు, తెగలు అస్తిత్వం కోసం పెనుగులాడుతున్నాయి. ఈ దశలో రాష్ట్రాలు బలహీనపడటం కానీ సంక్షేమ పాలన దెబ్బతినడం కానీ వాంఛనీయం కాదు. రాష్ట్రాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోక పోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. కేంద్ర ప్రభుత్వం కేవలం ఆర్థిక దృష్టితో ఈ అంశాన్ని చూడగూడదు. తమ విధానాలు తక్షణం, దీర్ఘకాలికంగా ఏ పరిస్థితులకు దారితీస్తాయో విజ్ఞతతో అర్థం చేసుకోవాలి.

## శాంతియుత నిరసన కాదు.. ఇది స్వదేశీ ఉగ్రవాదం

హైదరాబాద్: అమెరికాలోని విస్కన్‌సిన్ రాష్ట్రంలో ఇటీవల నల్లజాతీయులు భారీ విధ్వంసం సృష్టించారు. కినోషా పట్టణం గత కొన్ని రోజులుగా నిరసన జ్వాలలతో రగులుతున్నది. ఆగస్టు 23వ తేదీన జాకబ్ బ్లేక్ అనే నల్లజాతీయుడిని పోలీసులు ఏడుసార్లు షూట్ చేశారు. దీంతో ఆ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే పోలీసుల అకృత్యాలను ఖండిస్తూ .. నల్లజాతీయులు భారీ హింసకు దిగారు. కినోషాలో ఉన్న షాపులను, మాళ్లను, అనేక ప్రాంతాలకు నిప్పుపెట్టి ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ పట్టణంలో టూర్ చేశారు. హింస, విధ్వంసం వల్ల నష్టపోయిన ప్రాంతాలను ఆయన విజిట్ చేశారు. భారీ విధ్వంసానికి స్వదేశీ ఉగ్రవాదమే కారణమంటూ డోనాల్డ్ ట్రంప్ కామెంట్ చేశారు. అమెరికా పోలీసు విభాగంలో వ్యవస్థీకృత జాతివివక్ష ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను ట్రంప్ ఖండించారు. శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ విధ్వంసం శాంతియుత ప్రదర్శనలకు నిదర్శనం కాదు అని, కానీ ఇది స్వదేశీ ఉగ్రవాదానికి ఉదహరణ అంటూ ట్రంప్ కామెంట్ చేశారు. కినోషా పట్టణంలో వ్యాపారవేత్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పోలీసుల వైఖరిని సమర్థించిన ట్రంప్.. కొన్ని చెడు సంఘటనలకు మాత్రమే మీడియా అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపించారు. కినోషాలో అల్లర్లను అదుపు చేసేందుకు నేషనల్ గార్డ్స్ కూడా రంగంలోకి దిగారు. అక్కడ మళ్లీ వ్యాపారాలు ప్రారంభించేందుకు 4 మిలియన్ల డాలర్లు ఇవ్వనున్నట్లు ట్రంప్ చెప్పారు.

నవంబర్ 3వ తేదీన అమెరికా ఎన్నికలు జరగనున్నాయి. విస్కిన్‌సన్ రాష్ట్రం ఆ ఎన్నికలకు కీలకమైంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అక్కడ తన ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అల్లర్లలను ఆర్పకుండా ట్రంప్ వాటికి ఆజ్యం పోస్తున్నారని డెమోక్రటిక్ అభ్యర్థి బైడెన్ ఆరోపించారు. ఓపీనియన్ పోల్స్ ప్రకారం.. బైడెన్, ట్రంప్ మధ్య వ్యత్యాసం తగ్గుతున్నది.

## ఆకట్టుకుంటున్న దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి

హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద కేబుల్ బ్రిడ్జిగా నిర్మితమవుతున్న దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా రూ.184 కోట్ల వ్యయంతో నిర్మించిన 754.38 మీటర్ల పొడవైన త్వరలోనే అందుబాటులోకి రానుంది. తాజాగా విడుదల చేసిన ఈ తీగల వంతెన అందాలు మంత్రముగ్ధులను చేస్తున్నాయి. దీనికి సంబంధించిన వీడియోను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో వీడియోను పంచుకోగా.. నగర ప్రజలను ఆకర్షిస్తోంది. రంగురంగుల విద్యుద్దీప కాంతులతో కళ్లు తిప్పుకోకుండా చేస్తోంది. ఈ బ్రిడ్జి నిర్మాణంతో మాదాపూర్, జూబ్లీహిల్స్‌ల మధ్య దూరం గణనీయంగా తగ్గుతుంది. రంగురంగుల విద్యుత్ కాంతులతో హైదరాబాద్ మొట్టమొదటి హ్యాంగింగ్ బ్రిడ్జిగా పేరొందడంతోపాటు పర్యాటక ప్రాంతంగా రూపొందనుంది. రోడ్ నంబర్ 36, జూబ్లీహిల్స్, మాదాపూర్‌లపై వాహనాల ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది. ఈ సందర్భంగా కేటీఆర్ బిడ్జి నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీరింగ్ బృందాన్ని అభినందించారు. మౌలిక సదుపాయాల కల్పన వృద్ధికి కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వం 60శాతం బడ్జెట్‌ను ఖర్చు చేస్తోందని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పేద ప్రజల మనసుల్లో నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ఆర్

**- విశాఖ దక్షిణ నియోజక వర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్**

పూర్ణామార్కెట్ : దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి గారి 11వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ దక్షిణ నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పేద ప్రజలు మనసులలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఒకే ఒక్క నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి ఎంతో మంది విద్యార్థుల ఉన్నత విద్య కు తోడ్పాటు అందించి అదేవిధంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టిన మహా నేత అని అన్నారు తన తండ్రి బాట లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం లో ముందుండటం నిజంగా గొప్ప విషయం అని అన్నారు ఈ కార్యక్రమం లో స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ బెవర మహేష్, చొడిపల్లి శివ, చెన్నా ఈశ్వరరావు, కొండా కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## కడప విమానాశ్రయం వద్ద.. ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు

కడప : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో తన రెండురోజుల పర్యటనను ముగించుకుని బుధవారం కడప విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్లారు. బుధవారం ఉదయం ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న అనంతరం హెలికాప్టర్ లో ఉదయం 10.45 గంటలకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కడప విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుండి ప్రత్యేక విమానంలో 10.50 గంటలకు విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటుతో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్, సహాయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర రెడ్డి వున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వీడ్కోలు పలికిన వారిలో.. జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్, ఎస్పీ అన్బు రాజన్ తో పాటు.. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు, జేసీ (సంక్షేమం) ధర్మచంద్రా రెడ్డి, కడప నగర పాలక కమిషనర్ లవన్న తదితరులు ఉన్నారు.

## పాలిటెక్నిక్ లో ప్రవేశం కోసం ఆఖరుతేదీ ఈరోజే

భీమునిపట్నం: పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో ప్రవేశం కొరకు ఈ నెల 3 ఆఖరి అవకాశమనీ కళాశాల ప్రిన్సిపాల్ పి.వి శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు 2020-21విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం పొందుటకు పాలిసెట్-2020 ప్రవేశ పరీక్ష కు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకునేందుకు 2,3తేదీలలోపు ఆఖరి అవకాశం ఇచ్చినట్టు చెప్పారు.సెప్టెంబర్ 20న సాంకేతిక విద్యాశాఖ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు polycetap.nic.in%వెబ్సైట్ లో పదవతరగతి హాల్ టిక్కెట్ నంబర్, పుట్టిన తేది ,ఇతర వివరాలను పొందు పరుస్తూ రూ.400 చెల్లించి ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సమన్వయం

## యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసలుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

# పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : బ.పాడ్యమి; ఉ.10.41;
పూ.భా.రా.8.20; వర్జ్యము లేదు

గురువారం
03-09-2020

**మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**మిధునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు.

**మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# మహిమాన్వితం... శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాద్భుతమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడే స్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్ట కామేశ్వరుడు, శ్రీముకే శ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణి కర్ణికేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావ తీశ్వరుడు, శ్రీకాశీ పతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మిం చడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

చరిత్రకు నిలువుటద్దం గడికోట

## సంకీర్తన

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అద్భుతంగా నిర్మించారు.

మహత్యం..త్రివృక్షం...:

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

ఆలయ చరిత్ర...

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణు భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది.

1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



## గురుమోహన్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్న సిఎం

బద్వేలు : బద్వేలు టౌన్ కు చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు సింగ సాని గురు మోహన్ నేడు దివంగత ముఖ్య మంత్రి 11 వ వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయలోని ప్రియతమ నేత రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించిన అనం తరం రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డిని కలవడం జరిగింది ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి యువ నాయకుడు సింగ సాని గురు మోహన్ తో ఆప్యాయంగా పలకరిస్తూ క్షేమ సమాచారాలు తెలుసుకొని కొద్దిసేపు మాట్లాడడం జరిగింది బద్వేల్ మండలం రూరల్ నాయకుడు పోలిరెడ్డి కూడా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలక రించి మాట్లాడడం జరిగింది.

## అంగన్వాడీల్లో ప్రీస్కూల్ పిల్లలను చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం

### నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో ముమ్మరంగా ర్యాలీలు చేర్పులు




శరభవరం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు మణి, రాజేశ్వరి

నర్సీపట్నం : ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం , స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు అంతా అంగన్వాడీ పిలుస్తోంది అనే కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రాజెక్టు పరిధిలోని రోలుగుంట, నర్సీపట్నం, గొలుగొండ మండలం లో ఇప్పటికే అంగన్వాడీ కార్యకర్తలు చురుకుగా కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల్లో కూడా నాడు నేడు ప్రోగ్రాం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో ప్రజలు ప్రైవేట్ స్కూల్ వైపు మొగ్గు చూపడం మానేశారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ నమోదు చురుగ్గా సాగుతోంది. మారుమూల గ్రామాల్లో సైతం నూతన అంగన్ వాడి కేంద్రాలు నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రా లకు శాశ్వత భవనాలు, సకల సౌకర్యాలు కల్పిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా డా.వైయస్.రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి వేడుకలు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న వైయస్ఆర్ పార్టీ కార్యాలయం నందు దివంగత నేత అపర భగీరథుడు డాక్టర్.వైయస్. రాజశేఖర రెడ్డి గారి 11వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహా నేత డా.వైయస్.రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్. రాజ శేఖరరెడ్డి ప్రభుత్వంలో ఆయన చేసినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మరియు పథకాల గురించి,అదే విధంగా రాజశేఖర రెడ్డి పాలనను గుర్తు చేసుకుంటూ పలువురు ఆయనను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఇప్పుడు తన కుమారుడు వైయస్.జగన్మో మోహన్ రెడ్డి పాలన కూడా తండ్రి పాలనను స్మరిస్తుందని ఈ సందర్భంగా దడాల.సతీష్ మాట్లాడడం జరిగింది.వైసీపీ నాయకుడు ధారా వెంకట రమణ జ్యోతి ప్రజ్వలన చేసి వైయస్. రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అన్నవరం పట్టణ కోఆర్డినేటర్ బొబ్బరాడ.సత్య వర ప్రసాద్,అల్లాడ. సూరి బాబు,మెరపల. చంద్ర రావు, ఆసిన శ్రీను,కొల్లు. చిన్న, సింగంపల్లి రాము,చిట్రా. చంద్రరావు, కాంద్రకోట రాజు, పలివెల కొండల రావు, బలువు. రాంబాబు, వెదురుపాక.మూర్తి, వాడపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కొయ్యూరు : కొయ్యూరు మండల జనసేన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. ముందుగా రాజేంద్రపాలెం పిహెచ్సి వద్ద ప్రజలకు అందుబాటులోకి శానిటైజర్ స్టాండ్ అందజేశారు. అనంతరం పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. అల్లూరి ఫౌండేషన్ శ్యామల వరలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా వరలక్ష్మీ మాట్లాడుతూ మేమంతా పవన్ కళ్యాణ్ బాటలోనే నడుచుకుంట ామన్నారు. మాకు పదవులు అక్కర్లేదని, అందరికి ప్రతీ పేదవాడికి న్యాయం జరగాలని ఆశిస్తున్నా మన్నారు.

అలాగే శ్యామల వరలక్ష్మీ కూడా బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. అనంతరం సింగవరం కిడ్నీ బాధితుడు 20 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జిబాబు, లక్ష్మణరావు, జి.శేషుబాబు, వి.నాగసాయి, ఎన్.శ్రీను, సత్తిబాబు, కె.రాజేష్, ఇ.బుజ్జిబాబు, పి.రాజేష్, జి.శ్రీను, కె.నానాజీ పాల్గొన్నారు.

## జి.వి.రవీంద్రుడుకి 'విద్యారత్న' అవార్డు ప్రధానం

విశాఖపట్నం : ఆస్ట్రేలియా లోని అంతర్జాతీయ విద్యా ఫోరం వారు 'రామకృష్ణ' పాఠ శాలలో ప్రిన్సిపాలుగా పనిచేసే జి.వి.రవీంద్రుడుకి 'విద్యా రత్న' బిరుదు ప్రధానం చేశారు. పాఠ శాల సంచాల కులు మరియు అపుస్మా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎ.క్రిష్ణారెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారు. జి.వి.రవీం ద్రుడు రామకృష్ణ మరియు శ్రీరామకృష్ణ పాఠ శాలల ప్రిన్సిపాలుగా గత 15 సం.గా పని చేస్తున్నారు. ఆయన అంకిత భావంతో విద్యార్థుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడుతుంటారు. అంతర్జాతీయ విద్యా ఫోరం, ఆస్ట్రేలియా(న్యూ సౌత్ వాల్స్) వారు 2019-20 సంవత్సరానికి గాను 'విద్యా రత్న'అవార్డును రవీంద్రుడు గారిలో దూరదృష్టి, ప్రతిభను మరియు ఉపాధ్యాయ, విద్యార్థుల సహకార కార్యకలాపాలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు అని అంతర్జాతీయ విద్యా ఫోరం వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల నుండి మాత్రమే కాకుండా నగరంలోని ఉన్నత విద్యావేత్తల నుండి కూడా ప్రశంసలు అందుకున్నారు.

## మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలి

### పసిని మర్రిపాలెం గ్రామ గిరిజనులు

అనంతగిరి: అనంతగిరి మండలంలో రోంపల్లి పంచాయతీ లోపసిని. గ్రామంలో.కోనేపు శాంతి కూతురు మూడు నెలల పాప మృతి.పసిని.మర్రిపాలెం గ్రామాల్లో 40 మంది ఆదివాసి కుటుంబాల్లో లో మలేరియా జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మర్రిపాలెము.:- 1 నేగలసురమ్మ(36), కోట పర్తి బుచ్చిబాబు(23), డోల జోగయ్య(40), కోట పర్తి గంగమ్మ(50), డోల సత్యవతి(20), దూల దేవుడమ్మ(19), కోట పర్తి లక్ష్మి(26), కోట పర్తి బీమాలమ్మ(52), ముత్తా శోభన్(20), గ్రామ వాలంటీర్లు గత వారం రోజుల నుండి జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. వీటితో పాటు మరో 20 మంది జ్వరాలతో ఇబ్బందులు పడు తున్నారు.

పసినీ గ్రామంలో మరో 18 మంది తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. దమ్మి పెంటమ్మ(50) ఆశా కార్యకర్త, దమ్మి రవికుమార్(18), కొనంపర్తి కొండలరావు(17).

ఈ గ్రామాలు చిలకల గడ్డ పంచాయతీ జీ గులుపాడు గోస్తనీ నది దాటుకుంటూ 14 కిలోమీటర్లు బురదలో నడుచుకుంటూ ఎస్.కోట ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్తున్నారు. పై రెండు గ్రామా లకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బైక్ నుంచి జారిపడి మహిళ మృతి

అనంతగిరి : మండలంలో కివర్ల పంచాయితీ కేంద్రానికి చెందిన మహిళ బైక్ పై ప్రయాణిస్తూ మార్గం మధ్యలో జారిపడి మృతి చెందింది వివరాల్లోకి వెళ్తే కివర్ల గ్రామానికి చెందిన రూడి వరహాలమ్మ 45 బైక్ పై జలాడ గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో జారిపడి రోడ్డుకి తల తగలడంతో తలకు బలమైన గాయం అయ్యింది స్థానికులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని ఆమెను వెంటనే ప్రయివేటు వాహనంలో పినకోట పిహెచ్సికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిందని కుటింబీకులు తెలిపారు.

## మనస్థాపం చెంది వివాహిత ఆత్మహత్య

భీమునిపట్నం : మనస్థాపం చెంది వివాహిత నూతిలో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భీమిలి లో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం స్థానిక గొల్లవీధికి చెందిన లేటు గాడి అచ్యుతం భార్య, గాడి సత్యవతి (58) గత ఐదు నెలలుగా మానసికంగా బాధపడి భీమిలి బ్రాహ్మణ వీధిలో ఉన్న బొమ్మల నుయ్యి లో పడి మృతి చెందినట్లు చెప్పారు. కాగా బుధవారం తెల్లవారు జామున స్థానికులు ఈ విషయం ను తెలియపరిచారని చెప్పారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం ను పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్.ఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వైయస్ వర్ధంతి వేడుకలు

కొయ్యూరు : స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా బుధవారం కొయ్యూరు మండలం నల్లగొండ పంచాయతీలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం రాజులమ్మ ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు రమేష్, జిల్లా కార్యదర్శి జల్లి బాబులు, వారా నూకరాజు, కొప్పు రాజులమ్మ, గాడి సత్యనారాయణ, బండి సుధాకర్, సావిత్రి, కొప్పు రమేష్, పొత్తూరు తాతారావు, జోరంగి రామారావు, మహేష్, రాము, గోకిరి చిన్నారావు, అంకంపాలెం శ్రీను, ఆడాకుల రాంబాబు, మామిడి రమణ, లక్ష్మణరావు, నరేష్, గోపాల్, హనుమంతరావు, వెంక టేష్, కృపా, పి.చిన్నబ్బాయి, ఎస్.చంద్ర రావు, కన్నాబాబు, నాగేంద్ర, నల్లగొండ యూత్ పాల్గొన్నారు.

వైయస్సార్‌కు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

## జనసేన నాయకుని పుట్టినరోజు సందర్భంగా పాలు, రొట్టెలు పంపిణీ

భీమునిపట్నం : జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా భీముని పట్నం గవర్నమెంట్ హాస్పిటల్లో జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు మద్దిల శ్రీనివాస్, గాడు రత్నాజీ పాలు,రొట్టెలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ 3 వార్డు అధ్యక్షుడు లయన్ డాక్టర్.సత్తరవు వాయునందనరావు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో 3వవార్డు బీజేపీ నాయకులు రాజ్ పురోహిత్ కుమార్, పి.రాజేంద్ర ప్రసాద్, పి. భరత్ కుమార్, కె.రాజారావు, ఈ కార్యక్రమంలో హాస్పిటల్ హెడ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

అచ్యుతాపురం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు బుధవారం అచ్యుతాపురంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజ శేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్య క్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము), వైసిపి మండల అధ్యక్షులు మారిశెట్టి సూర్యనారాయణ, యల మంచిలి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్మాల కుమార్, దేశంశెట్టి శంకర్, కూండ్రపు వెంకునాయుడు, ద్వారపురెడ్డి బాబ్జి, వడిశల శ్రీనువాసరావు, కూండ్రపు రమణ, ఎంపిటీసీ అభ్యర్థి రావి శోభన్ బాబు, పోలవరపు పారు నాయుడు, శనివాడ జువ్వాలనాయుడు, కొమ్మోజు ఈశ్వరరావు అధిక సంఖ్యలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవాడ లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### - 500 మాస్కులు పంపిణీ

పవన్ కళ్యాణ్ మాస్కులు ధరించి ఉన్న గోవాడ యువత

చోడవరం : మండలంలోని గోవాడ గ్రామంలో పవన్ కళ్యాణ్ యూత్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు కరోనా నివారణపై అవగాహన కల్పించడంతో పాటు, 500 మార్కులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, సామాజిక దూరం తో పాటు, తప్పనిసరిగా మాస్కులు ధరించాలని అన్నారు. సాయంత్రం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరణం శేఖర్ ఏ. త్రివేణి కుమార్, తుమ్మగుంట సంతోష్ కుమార్, శర ఖానా గణేష్, లంక శ్రీను, స్థానిక యువత పాల్గొన్నారు.

## రక్తదాన శిభిరాలకు విశేష స్పందన

అనకాపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సర్వేజన ఐక్యవేదిక పరివేక్షణలో సురభి హరీష్ ఆద్వర్యంలో వేల్పులవీధి రామాలయం వద్ద లాక్ డౌన్ శిభిరం నిర్వహించారు. ఈ రక్తధాన శిభిరానికి అనూహ్య స్పందన లభించింది. జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేసి, పవన్ మీద అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సునీల్, బొద్దపు ప్రసాద్, ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, దాసరి సంతోష్, పెదిరెడ్ల రమేష్, గళ్ల వినోద్, స్వూరూప్, గౌరీష్, కోమటి నవీన్, చండక మోహన్, శశి, మళ్ల సాయి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైయస్.రాజశేఖర్‌రెడ్డి

## దివంగత నేత వర్ధంతి కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



వెంకన్నపాలెంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని వెంకన్నపాలెం జంక్షన్ లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. ఆయన బాటలోనే తండ్రికి తగ్గ తనయుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేరు తెచ్చుకున్నారన్నారు. అనంతరం పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, ఏడువాక సత్యారావు, దాడి గంగరాజు పల్ల నర్సింగరావు, శ్రీకాంత్, వేచలపు ప్రకాష్, బొడ్డేడ సూర్యనారాయణ, మల్ల శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూరి శెట్టి నాగ దుర్గ గోవిందా, శరగడం నాగేశ్వరరావు తన కళ తాత నాయుడు, అప్పికొండ లింగ బాబు, వెంకన్నపాలెం మాజీ సర్పంచ్ సోమి నాయుడు, తదితరులు పాల్గొన్నారు. చోడవరం పట్టణం కొత్తూరు జంక్షన్ లో వైసిపి నాయకులు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో 'మన అంగన్‌వాడీ పిలుస్తోంది' కార్యక్రమం

విశాఖపట్నం : అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్‌లో గల కెఆర్ఎం. కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ మరియు సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి ఆదేశాల ప్రకారం 24.8.2020 నుండి 2.09.2020 వరకు 'మన అంగన్‌వాడీ పిలుస్తోంది'లో భాగంగా 3+, 4+ పిల్లలను గృహ సందర్శన ద్వారా గుర్తించి అంగన్‌వాడీలో నమోదు చేసుకుని 5+ పిల్లలను అంగన్‌వాడీ టీచర్ ఆర్.సుబ్బలక్ష్మి సిఎంబి స్కూల్‌లో జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో...

తల్లులు, మహిళా పోలీస్ సి.హెచ్.అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్రె శ్రీకాంత్ కు రక్షణ కల్పించాలి

## సినీ నిర్మాత నూతన్ నాయుడు వెంటనే అరెస్ట్ చేయాలి : సీపీఎం

నిరసన కార్యక్రమం చేస్తున్న దృశ్యం

ములగాడ : విశాఖ జిల్లా పెందుర్తి సుజాతనగర్ లో నివాసం ఉంటున్న సినీ నిర్మాత నూతన్ నాయుడు ఇంట్లో పనిచేసి మానేసిన దళిత యువకుడు శ్రీకాంత్ ను కులం పేరుతో దూషించి, దాడిచేసి గాయపరిచి, శిరోముండ నానికి కారణమైన నూతన్ నాయుడు పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్ .లక్ష్మణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాంత్ అనే దళిత యువకులపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం శ్రీహరిపురం కోడ్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మల్కాపురంపుజోన్ కార్యదర్శి లక్ష్మణమూర్తి మాట్లాడుతూ శ్రీకాంత్ దళిత యువకుడు నన్నేమీ చేయలేడు అని గర్వంతో గుండు గీయించారన్నారు. అటువంటి దుర్మార్గున్ని వెంటనే అరెస్టు చేసి కేసులు పెట్టాలనిడిమాండ్ చేశారు. శ్రీకాంత్ కు ప్రాణభయం ఉందని రక్షణ కల్పించా లన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు మాట్లాడుతూ రాష్ట్రపతి దళితుడైన దళితులపై దాడులు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్మార్గడైన నూతన్ నాయుడును వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇల్లు, ఉద్యోగంతో పాటు శ్రీకాంత్ కు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జూన్ నాయకులు పి పైడ్రాజు టి అప్పారావు, కె.నూకరాజు, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కే రమణ, రైల్ బాబు సూరిబాబు, రామారావు, రామలక్ష్మి తదితర్లు పాల్గొన్నారు.

## సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్, ఇంక్లూజివ్ స్టడీస్ ఇంఛార్జి సంచాలకులుగా

# సుబ్బారావు బాధ్యతల స్వీకరణ

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ స్టడీ సోషల్ ఎక్స్‌క్లూజన్, ఇంక్లూజివ్ పాలసీ సెంటర్ ఇంచార్జి సంచాలకునిగా ఆచార్య పి.సుబ్బారావు నియమితులయ్యారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరించారు. అనంతరం ఆచార్య సుబ్బారావు సెంటర్ ఇంచార్జి సంచాలకులుగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య సుబ్బారావును పలువురు ఆచార్యులు అభినందించారు.

# 34వ రోజు కొనసాగిన శానిటైజర్ల పంపిణీ

అనకాపల్లి : జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం పిలుపు మేరకు అనకాపల్లి సేన కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం 34 వ రోజు శానిటీజర్ లు, మాస్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐతే సీతారాం సేవలు కేవలం అనకాపల్లి పరిసర ప్రాంతాలు, గ్రామాల్లో నే కాకుండా ఆయన అభిమానుల కోరిక మేరకు జిల్లా నలుమూల ప్రాంతాలకు విస్తరించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అందులో భాగంగా పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో మాస్కు లు, శానిటీజర్ లు పంపిణీ చేశారు. అలాగే జనసేన అధ్యక్షుడు పవన కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు , ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, షేక్ ఉమర్ భాయ్,బొడ్డేడ మధుకుమార్, కంకట కోటి,కొంకుపుడి రమేష్, జోడా దిలీప్ కుమార్, అడపా నరేంద్ర, పెంటకోట కిషోర్, అప్పికొండ శ్యామ్ లాల్ తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం లో విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తీగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కాచిన నీరు తాగడం తో పాటు రోజు కి రెండు సార్లు ఆవిరి పట్టాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కరోనా వ్యాప్తి అదుపులోకి వచ్చే వరకు తమ నాయకుడు కొణతాల సీతారాం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటారని తెలిపారు. అనంతరం200 మందికి శానిటీజర్ లు, మాస్కులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో క్కాకక్కారల పుడి వర్మగొల్ల దుర్గ, విశ్వనధూళ, పెంటకోట కిషోర్‌సీతారామ్ అభిమానులు పాల్గొన్నారు.

# గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో వైయస్సార్ వర్ధంతి

గొలుగొండ : గొలుగొండ మండలంలో పలు గ్రామాల్లో బుధవారం వైయస్సార్ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు.

ఈ సందర్భంగా వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చీడి గుమ్మలు, ఏఎల్‌పురం, పాత మల్లంపేట, జోగుంపేట పాకలపాడులో ఘనంగా నిర్వహించారు.



వైయస్సార్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న వైసిపి నాయకులు

# కశింకోట తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

అనకాపల్లి : కశింకోట తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇటీవల ప్రజా ఫిర్యాదుల కోసం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన14400 నెంబరు కు కసింకోట తహసిల్దార్ కార్యాలయం పై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని ఏసీబీ డీఎస్పీ రంగరాజు తెలిపారు. ఈ తనిఖీల్లో మ్యుటేషన్ కోసం రైతులు అర్జీ పెట్టుకున్న పాసు పుస్తకాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహ రించడం. కొన్ని పాస్ బుక్కులు మంజూరులో అవకతవకలు జరిగినట్టు, అలాగే అనధికారంగా నలుగురు వ్యక్తులను నియమించుకుని వారితో కార్యకలాపాలు జరపడం. ఈ సేవ నిర్వాహకులతో కలిసి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు లో అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించడం జరిగిందని. కార్యాలయ రికార్డులు నిర్వహణ కూడా సరిగ్గా చేయడం లేదని. ఈ విషయాలన్నీటి పై ఏసీబీ డీజీ నివేదిక పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో ఏసీబీ అదనపు ఎస్పి షకీలా భాను, తోపాటు డీఎస్పీ రంగరాజు, సిఐలు పాల్గొన్నారు.

# 29వవార్డులో ఘనంగా వైఎస్సార్‌కు ఘన నివాళులు

విశాఖపట్నం : వైసీపీ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త విఎంఆర్‌డిఎ మాజీ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మన ప్రియతమ నేత, దివంగత మహానేత, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిలి గారి 11 వ వర్ధంతిని పురస్క రించుకొని 29వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణ రావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జగదాంబ జంక్షన్ లో వున్న దివంగత లివైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక అమెరికన్ ఓల్డేజ్ హోమ్ లో వృద్దులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనము, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కూడా భోజనాలు ఘనంగా నిర్వహించారు వీటితో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లి ఉరికిటి నారాయణరావు చేతులు మీదుగా పేదలకు రేషన్ సామగ్రి పంచిపెట్టారులి. ఈ కార్యక్రమంలో కండిపల్లి సతీష్, చోల్లంగి శేఖర్,కిలాని అప్పారావు, సారిపల్లి వెంకు.%ూ. చీ% బీచ్ రాజు. వెంకట్రావు. స్వామి. కాళ్ళ అశోక్. పైడి రాజు. తిరుమలరావు.గోలగని సతీష్.ముప్పర్తి శేఖర్. మధు. పల్లా రాధ లక్ష్మి, బూల్లెట్ రవి ఉమామహేష్, బొడ్డు ధనరాజ్, తమ్మినేని శ్రీనివాస్, కాయిత మధు, ఒమ్మి కిషోర్, తదితరులు మరియు స్థానిక నాయకులు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# దివంగత మహానేత వైఎస్సార్ కు ఘన నివాళి

గాజువాక : 86వ వార్డులో వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి దామా సుబ్బా రావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ నగర్ కూడలి వద్ద బుధవారం నిర్వహించిన ఈ వేడుకల్లో గాజువాక వైకాపా యువ నాయకులు తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి తనయుడు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా రాజశేఖర్ రెడ్డి బాటలో వెళ్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధిపథం పట్టిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో జగన్ గారి పరిపాలనలో రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందు తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత జర్నలిస్ట్ వార్తా ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక చేయూత

గాజువాక: గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక ఇంచార్జ్ దేవన్ రెడ్డి చేతుల మీదగా గాజువాక వార్తా దినపత్రిక రిపోర్టర్, దివంగత జర్నలిస్ట్ వార్త ప్రసాద్ కుటుంబానికి 2లక్షల 12వేల 500ల నగదును అందజేశారు. జర్నలిస్టు వార్తా ప్రసాదు అకాల మరణం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రసాదు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు గాజువాక జర్నలిస్టు సోదరులుతో పాటు, అన్ని పార్టీల నాయకులు ముందుకు వచ్చారు. అందరితో సౌమ్యంగా మెలిగిన ప్రసాదు కు ఆర్థికంగా ఆదుకోవాలని అలోచన తో గాజువాక నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులు రూ. 67,500 ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పిలుపుతో వైఎస్సార్సీపి కార్పొరేటు అభ్యర్థులు, నాయకులు స్పందించి 1 లక్షా పదిహేను వేలు ఇచ్చారు. బిజేపి నాయకులు రూ.15 వేలు, జనసేన రూ.ఐదు వేలు , బయట వ్యక్తులు రూ. 10 వేలు సహా యం అందించారు. మొత్తం 2 లక్షల 12 వేల ఐదువందలు రూపాయిలు ప్రసాదు కుటుంబానికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక ఇంచార్జ్ దేవన్ రెడ్డి చేతులు మీదుగా బుధవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ ప్రసాదు పిల్లలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తిప్పల దేవన్ రెడ్డి,వైసీపీ నాయకులు దర్మాల శ్రీను, గౌస్ ప్రసాదు కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి బాసటగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక జర్నలిస్టులు మూల గిరిబాబు, సాక్షి శశి, శేషు,పరశురాము,గుప్తా,మూర్తి, సాయి, శిరీష, సందీప్.గోవింద్, కృష్ణ, కృష్ణశ్రీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సోదరుల ఐకమత్యంతో ప్రసాదు కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోగలిగాం.

## స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి

# విగ్రహం ఆవిష్కరణ

దొండపర్తి : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 11వర్ధంతి సందర్భంగా 26 వార్డులో అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జి వద్ద యువజన విభాగం నాయకులు ఎం సునీల్ అద్వర్యం నిర్మించిన వైస్సార్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ , విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి కొనియాడారు. అదే స్ఫూర్తితో ఆయన తనయుడు మరింత మెరుగ్గా జన రాజకమైన పాలన అందిస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో 26 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పీల వెంకటలక్ష్మి, 43 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పి. ఉషాశ్రీ , రవి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్సార్ కు ఘన నివాళి

గాజువాక : మహానేత, పేదల గుండెచప్పుడు వైస్సార్ వర్ధంతి సందర్భంగా 66 వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బీసీ రోడ్ కూడలి వద్ద ఉన్న వైస్సార్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి, గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవన్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి, అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసి భావితరాల వారికి మార్గదర్శకం గా నిలిచిన మహానేత వైస్సార్అని అన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ తండ్రికి మించిన తనయుడిగా నిరూపించుకుంటు ముందుకు దూసుకుపోతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం పేద మహిళలకు సుమారు 100 మందికి దేవన్ రెడ్డి చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెక్రటరీ ఎస్ ఎం డి గౌస్, సీనియర్ నాయకులు ఇర్ఫాన్,కరణం వేణు గోపాల్,రాష్ట్ర

ఎస్సి సెల్ కార్యదర్శి పరదేశి,నక్క వెంకట రమణ,రాజా,సఫి, మహిళ నాయకులు పల్లా చినతల్లి,రోజా రాణి,ఎస్ కె ఆశ,ముంతాజ్ బేగం,ఈశ్వరి,పద్మ, కూరకుల శ్రీను, రాము, మోతి, సర్దార్, సాహీద్, పర్వేజ్, నఫీజ్, హసన్, బాషా, సమీర్, రోహన్, వార్డు నాయకులు, శ్రేణులు, ఇమ్రాన్ యువసేన, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత నేత వైయస్సార్ భౌతికంగా దూరమైన

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు

అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు అక్కయ్యపాలెం షాధీఖానా కల్యాణమండపంలో మాజీ కార్పొరేటర్ బానాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి వారిని స్మరించుకుంటూ ఘన నివాళు లర్పించి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పరిపాలన,ప్రజా సంక్షేమం విషయంలో వై.యస్ రాజశేఖర్ రెడ్డి నిర్ణయాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనందరికీ దూరమయిన,ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రూపంలో బతికే ఉన్నారని అన్నారు. వై.యస్.ఆర్ టైమ్ లో పేదలకు 25లక్షల ఇళ్లు నిర్మించారని అలాగే ఇప్పుడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేదలకు 30లక్షల ఇళ్ళు ఇస్తుంటే చంద్రబాబు కోర్టులు ద్వారా అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాధం గారు,44వార్డు నాయకులు AVS నాయుడు, హాబీబ్ ,పి.గోపి,గోపి,బసీర్,భాలమని,అలివేణి తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ ఆధ్వర్యంలో శానిటైజర్లు మాస్కులు పంపిణీ

అనకాపల్లి : ఎన్టీఆర్ వైద్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా కాండ్రేగుల సునీల్ ఆద్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ అచ్యుత్, ప్రసాద్, కర్రి సాయి, నాని, అజయ్, పవన్, ఆనంద్ చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం

విశాఖపట్నం : దివంగత ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాంతారావుబిబి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, ప్రొఫెసర్ ప్రేమనందం హాజరయ్యారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసిన అనంతరం బియ్యం, కోడిగుడ్లు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై ఎస్ ఆర్ సి పి విశాఖ తూర్పు నియోజకవర్గం విజయనిర్మల గారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి పేదల పెన్నిధి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీ 108, 104 లాంటి బహుత్తర కార్యక్రమాలు చేసినటువంటి ప్రజల గుండెల్లో సుస్థిరంగా ఉన్నారని ఆయన ఆశయాలు జగన్మోహన్ రెడ్డి గారి తోనే సాధ్యం అని అన్నారు.

## నూకాంబికాను దర్శించుకున్న అమర్



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారిని బుధవారం అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్, పార్లమెంట పరిశీలకులు దాడి రత్నాకర్ దర్శించుకున్నారు. కరోనా వైరస్ మూలంగా కొద్దిరోజులుగా ఆలయం మూతపడింది. బుధవారం తిరిగి తెరుచుకుంది.

ఈసందర్భంగా అమర్నాథ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో అధికారులు అన్నపూర్ణ తదితరులు స్వాగతం పలికారు.

ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ...

వైసీపీ నాయకులు మంద పాటి జానకి రామ రాజు. మళ్ల బుల్లి బాబు. ఆళ్ల నాగేశ్వరరావు, కొణతాల మురళీకృష్ణ. గొర్ల సూరి బాబు. పలకా రవి. పీళ్లా రాంబాబు. జాజుల రమేష్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా దివంగత మహానేత

## డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు

గాజువాక : దివంగత మహానేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి వేడుకలు పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. 58,59,60, 61,62,63,40వ వార్డ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో బుధవారం శ్రీహరిపురం, మల్కాపురం, ఏ కె సి కాలనీలలో నిర్వహించిన ఈ వేడుకలలో వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ వైకాపా కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయప్రాసాద్ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతాలకు అతీతంగా ప్రజల అభిమానం చూరగొన్న గొప్ప దార్శనికుడు వైస్సార్ అని అన్నారు. అసాధ్యమైన పధాకలను సుసాధ్యం చేసి సంక్షేమ సారధిగా తెలుగు రాజకీయల్లో తనకంటూ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. మరణం లేని మహానేత, భౌతికంగా అయన లేకపోయినా అయన కలలు కన్న రాజ్యం జగనన్న రూపంలో వర్ధిల్లుతుందని తెలిపారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి పేదలకు అల్పాహారం అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలిడింది బద్రి,గుండపు నాగేశ్వరరావు, పిలక రాము,పి. వి. సురేష్, కన్నబాబు, పొట్టిమూర్తి, ధనలత,ఉద్దా భాస్కరరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు నర్సుల జీతాల్లో అసమానతలొద్దు..!

- కేజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన
- జీవో నె.44 ప్రకారం స్టాఫ్ నర్సులను పర్మినెంట్ చేయాలంటూ డిమాండ్
- ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది

విశాఖపట్నం : కాంట్రాక్టు పద్ధతిలో సేవలందించే నర్సింగ్ సిబ్బంది వేతనాలలో హెచ్చు తగ్గులను సరిచేయాలని నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. గత ఆర్నెల్లుగా పర్మినెంటు ఉద్యోగులతో సమానంగా ప్రాణాలకు తెగించి కోవిడ్-19 విధులు నిర్వహిస్తున్న తమకంటే ఇటీవల కోవిడ్-19 విధుల కోసం రిక్రూట్ చేసిన స్టాఫ్ నర్సులకు అధిక వేతనం నిర్ణయించడం సబబుగా లేదని అసోసియేషన్ ఉటంకించింది. ఈమేరకు నగరంలోని కింగ్ జార్జ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం ఒప్పంద వేతనంపై పనిచేసే నర్సులు శాంతియుత నిరసన చేపట్టారు. నగరంలోని కింగ్ జార్జి ఆస్పత్రి(కేజీహెచ్), విక్టోరియా జనరల్ హాస్పిటల్(వీజీహెచ్) విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఆస్పత్రులలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు. సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే స్టాఫ్ నర్సులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియామకం చేపట్టి రాష్ట్రంలోని వివిధ బోధనాస్పత్రులు (టీచింగ్ హాస్పిటల్స్)లో గత ఐదేళ్లుగా పనిచేస్తున్న తమకు నెలకు రూ. 22,500 ఒప్పంద వేతనం చెల్లిస్తూ, అదే పని కోసం డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తుల ద్వారా తాజాగా చేపట్టిన నియామకంలో స్టాఫ్ నర్సులుగా విధుల్లో చేరిన ఒప్పంద ఉద్యోగులకు 34,000 వేతనం నిర్ణయించడం తమలో తమకు తగవులు పెట్టే విధంగా ఉందని జయలక్ష్మి తన ప్రసంగంలో పేర్కొన్నారు. రోజుకు ఎనిమిది నుంచి 12 గంటలపాటు నిరంతరాయంగా పి.పి.ఇ. కిట్ ధరించి విధులు నిర్వర్తిస్తున్న తమ పట్ల ముఖ్యమంతి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి కరుణ చూపి సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. జి.ఒ. నెంబరు 44 ప్రకారం డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిదిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులందరినీ పర్మినెంటు చేయాలి, నర్సింగ్ పోస్టుల భర్తీలో కాంట్రాక్టు విధానానికి స్వస్తి పలకాలి, జగన్ అన్న మా కుటుంబాలకు భరోసా కల్పించాలి, పేషెంట్ల ముఖాల్లో సంతోషం నింపే తమ ముఖాల్లో సంతోషం నింపే బాధ్యత జగనన్నదే.. వంటి ప్లకార్డులతో విధులకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా ఈ నిరసన చేపట్టడం గమనార్హం. నిరసన అనంతరం .. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా పుష్పనివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గౌసియా, గ్రేస్, సౌమ్య, హైమ, శిరీష తదితరులుమాట్లాడారు. విశేష సంఖ్యలో పాల్గొన్న ఒప్పంద స్టాఫ్ నర్సులు, మద్దతుదార్లతో ఆ ప్రాంగణమంతా ఉద్యమ వాతావరణం కనిపించింది.

జీవీఎంసీ 3వ జోన్ వార్డ్ 28 లో దివంగత సీఎం వైస్సార్ సంస్మరణ కార్యక్రమం లో వార్డ్ ప్రెసిడెంట్ రంధి గోపికృష్ణ, పచ్చిరిపల్లి రాము, వార్డ్ సెక్రటరీలు జాన్ బాబు, అమృత దీప్తి, శానిటేషన్ సెక్రటరీ రాజు మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ముగిసిన విశాఖ శారదా పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష

- గంగానదిలో స్నానమాచరించి దీక్షను ముగించిన స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర
- రిషికేశ్ లో రెండు నెలల పాటు సాగిన దీక్ష

రుషికేశ్ : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు రిషికేశ్ లో చేపట్టిన చాతుర్మాస్య దీక్ష ముగిసింది. బుధవారం ఉదయం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర గంగానదిలో స్నానమాచరించి దీక్షను ముగించారు. అనంతరం భగవద్గీతను పఠించి రిషికేశ్ లోనే వీరభద్ర మందిరాన్ని సందర్శించారు. ఆ తర్వాత సీమోల్లంఘన సాంప్రదాయాన్ని పాటిస్తూ గ్రామ పొలిమేరలు దాటేందుకు హరిద్వార్ వెళ్ళారు. జూలై 5వ తేదీన వ్యాసపూజతో ప్రారంభమైన చాతుర్మాస్యం రెండునెలల పాటు తపోదీక్షతో సాగింది. దీక్షా కాలంలో పీఠానికి పరంపరానుగతంగా వచ్చిన గురువులను స్వామీజీలు నిరంతరం స్మరించుకున్నారు. వేదాంత పరమైన అంశాలపై చర్చించారు. నిత్యం వేద విద్యార్థులకు శాస్త్ర సంబంధిత అంశాలపై పీఠాధిపతులు స్వరూపానం దేంద్ర పాఠాలు బోధించారు.

ఆదిశం కరుని శంకం భాష్యాన్ని, ప్రస్థానత్ర య భాష్యాన్ని పఠిస్తూ పరమ పవిత్రంగా దీక్షను కొనసాగించారు. రిషికేశ్ లోని విశాఖ శారదాపీఠం ఆశ్రమంలో ఈ దీక్షను నిర్వహించారు. పీఠాధిపతులు తమ స్వహ స్తాలతో గంగానదికి నిత్యం హారతులిచ్చారు. అలాగే పీఠం అనుష్ఠాన దైవం రాజశ్యామలా స్వరూప శారదా చంద్రమౌళీశ్వరులను పీఠార్చన ద్వారా నిత్యం ఆరాధించారు. దీక్షా కాలంలో వినాయక చవితి, కృష్ణాష్టమి వేడుకలను ఆశ్రమంలోనే సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జగద్గురు ఆదిశంకరాచార్యల వారిని స్తుతిస్తూ వేద విద్యార్థులతో కలిసి తోటకాష్టకంను పఠించేవారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన అడైకృత్తిక ఉత్సవాన్ని, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి పరమ గురువులు సచ్చిదానందేంద్ర ఆరాధనోత్సవాలను ఈ చాతుర్మాస్య దీక్షా కాలంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి రోజున వేద విద్యార్థులతో ఉపాకర్మ చేయించి సప్తర్షులను ధ్యానిస్తూ జపమాచరించారు. కరోనా కష్టకాలంలోనూ ఆటంకం లేకుండా తపోనిష్టతో దీక్షను ముగించారు.

# జోహార్ వైఎస్సార్

**మొదటి పేజీ తరువాయి :**

పాటు కన్వీనర్లు, అనుబంధ సంఘాల నేతలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ... " కొన్ని ఒత్తిళ్లకు లోనై అభ్యర్థులను ఎంపిక చేసి ఉండవచ్చు. అభిప్రాయ భేదాలను మర్చిపోయి, పార్టీ గెలుపుకు కృషి చేద్దాం. పొరపాట్లు సరిదిద్దుకుని, ప్రతి వార్డుకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తేనే ఎన్నికలకు సన్నద్ధం అవుతాం. విశాఖ చంద్రబాబు చెప్పినట్లుగా అభివృద్ధి కాలేదు. ఐటీ సెజ్, ఫార్మా సెజ్ బీఆర్టియస్, రోడ్ల విస్తరణ, పారిశ్రామికీకరణ వైఎస్సార్ హయాంలోనే జరిగింది. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ తీసుకురావడానికి చంద్రబాబు అడ్డుపడుతున్నార"ని అన్నారు.

ఏపీ చరిత్ర ఉన్నంత కాలం వైఎస్సార్ చిరస్థాయిగా ఉంటారు

ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఉన్నంత కాలం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా ఉంటారని మంత్రి అవంతి

శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. సంక్షేమానికి వైఎస్సార్ బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. నవ శకం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. జూమ్ రాజకీయాలు చేసినా సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధిని ఆపలేరన్నారు. విశాఖ, అరకు ఎంపీలు ఎంవీవీ, మాధవిలు మాట్లాడుతూ.. ప్రతి పేద గుండెలో ఇల్లు కట్టుకున్న వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. దేశంలో మొట్టమొదటిసారి ఫీజు రీయింబర్సుమెంట్‌ను ప్రవేశపెట్టిన వ్యక్తి ఆయనేనని అన్నారు. గిరిజనులందరికీ పట్టాలు పంచిన ఏకైక వ్యక్తి వైఎస్సారేనని, ఆ తర్వాత ఏ నేత కూడా ఎకరం భూమి ఇవ్వలేదు సరికదా గిరిజనుల అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్ తర్వాత వైఎస్ జగన్ పట్టాలు ఇస్తున్నారని తెలిపారు.

# ప్రజాసంక్షేమ పథకాల రూపకర్త డాక్టర్ వైఎస్ఆర్

## ధర్మనగర్ లో వైయస్ఆర్ 11వ వర్ధంతి

అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు ధర్మానగర్ ఏరియాలో ఉన్న డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 11వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘన నివాళులర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిన దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డి పేదలపాలిట దేవుడిగా వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

చరిత్రలో నిలిచిపోయే నాయకుడు ముమ్మాటికీ ఒక్క వై.యస్.రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని దేశంలో మిగతా రాష్ట్రాలకు కూడా ఆయన సంక్షేమ పథకాలు మార్గదర్శకమయ్యాయని అన్నారు. వై.యస్.రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలు రామరాజ్యాన్ని చూశారని అలాగే ఇప్పుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పాలనను చూస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాథం, 55వార్డు నాయకురాలు కె.వి.యన్. శశికళ, అల్లు శంకరావు, వై.సింధ్దార్ధ, ఆళ్ళశ్రీను, డి.శ్రీనివాసరావు, కె.పి.రత్నాకర్, జె.గోవింద్, వై.శ్రీను,గంగా మహేష్, నంబాల ఈశ్వరవు, నూకరాజు, గౌతమ్, బద్రి, వెంకటేష్, పి.పద్మా, జామి దాసు,జగదీష్, లక్ష్మణ్, అప్పారావు, బుల్లిబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచిన వైఎస్సార్

నెల్లూరు : దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణపట్నం పోర్టుతో పాటు ప్రత్యేక ఆర్థిక మండలి కూడా వైఎస్సార్ చొరవ వల్లే వచ్చాయని, వీటితో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని కొనియాడారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మొయిల్ల గౌరి సహా పార్టీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్ మాదిరిగానే వైఎస్ జగన్

ముఖ్యమంత్రిగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. వైఎస్సార్ 11వ వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## చిన్నారికి సీఎం జగన్ దంపతుల ఆశీర్వాదం

వైఎస్సార్ కడప: సంక్షేమ సారథిగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా నేతగా మన్ననలందుకుంటున్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడిగా మారి చేయూతనందిస్తున్నారు. ప్రజా రంజక పాలనతోపాటు తన వద్దకు వచ్చే అభిమానులను చిరునవ్వుతో పలకరిస్తూ తండ్రిని తలపిస్తున్నారు. ఇక ఇడుపులపాయలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్ పార్టీ కార్యకర్తలు, స్థానికులతో మాట్లాడారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలోనే జ్యోతి అనే మహిళా అభిమాని సీఎం జగన్ దంపతులను కలుసుకుని తన బాబును ఆశీర్వదించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్, వైఎస్ భారతి చిన్నారిని చేతుల్లోకి తీసుకుని ఆశీర్వదించారు.

# సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ వైఎస్సార్ : మంత్రి అవంతీ

మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డ్ పరిధిలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో వార్డు వైసీపీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దివంగతనేత వైఎస్ రాజశేఖరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి అవంతి హాజరై దివంగత జననేత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగ నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ వైస్ హయాంలోనే రాష్ట్రంతో పాటు విశాఖ అభివృద్ధి జరిగిందని ఇప్పుడు అదే బాటలో తనయుడు పయనిస్తున్నారని తెలిపారు. కోర్ట్ కేసులతో చంద్రబాబు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి,ఇళ్లపట్టలని త్వరలోనే అందిస్తామని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు.రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ అబ్యర్దులను గెలిపించాలని కోరారు. విశాఖ భీమిలి నియోజకవర్గం ప్రాంతంలో పరిపాలన రాజధాని ఏర్పాటు కాబోతుందని, అప్పుడు మధురవాడ మధురమైన వాడగా తీర్చిదిద్దే అవకాశం లభించిందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం వైసిపి ఏడవ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, ఏడవ వార్డు వైసిపి జీవీఎంసీ కార్పొరేటర్ అభ్యర్థి పోతిన లక్ష్మీ పరమేశ్వరి ఆధ్వర్యంలో పేదవాళ్లకు సమకూర్చిన దుప్పట్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్ లను మంత్రి అవంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ వన్ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇన్ చార్జ్ ముత్తంశెట్టి మహేష్, పోతిన హనుమంతు రావు, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, వంకాయల మారుతీ ప్రసాద్, వాండ్రసి రవి కుమార్, కుడితి రామారావు, అల్లాడ లింగేశ్వరరావు, పిళ్ళా సత్యనారాయణ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనితీరుపై సమీక్ష నిర్వహించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం : నగరంలో ప్రతీ ఇంటినుండి విభజన చేసిన చెత్తనే విధిగా సేకరించాలని, చెత్తను వేరు చేసి ఇవ్వని ఇంటినుండి పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరించరాదని జి.వి.ఎం.సి. కమిషనర్ డా. జి. సృజన అన్నారు. బుధవారం ఉడా చిల్డ్రన్ ఎరీనా నందు నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనితీరుపై కమీషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రతీ ఇంటి నుండి చెత్త సేకరణ ఆన్ లైన్ వేస్ట్ మేనేజ్మెంటు వ్యవస్థ ద్వారా జరుగుతున్న పనితీరుపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై సమీక్షించిన కమీషనర్ 10 మంది శానిటరీ ఇన్స్పెక్టర్ల పనితీరు బాగులేదని అందులో ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్ల పనితీరు నిర్లక్ష్యంగా ఉందని, వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు సిద్ధం చేయవలసినదిగా అదనపు కమీషనర్ డా. వి. సన్యాసి రావును కమీషనర్ ఆదేశించారు.

మిగిలిన 8 మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు వచ్చే వారం జరుగబోయే సమీక్షకు వారి పనితీరును మెరుగుపరచుకోని పక్షంలో వారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని అదనపు కమీషనరుకు సూచించారు. ఈ ఓ.డబ్ల్యూ.ఎం.ఎస్. వ్యవస్థ ఏజన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఆ సంస్థ ప్రతినిధిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతీ వార్డులో పేషియల్ రికగ్నిషన్ వ్యవస్థ ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్య కార్మికులు హాజరు విధానంకూడా సరిగా లేదని శానిటరీ ఇన్ స్పెక్టర్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాదుల నివారణపై ప్రజలలో అవగాహన పరచుటకు వార్డు సెక్రటరీ ప్రతీ రోజూ ఇంటింటి సర్వే జరపాలని కమిషనర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు శతశాతం జరగాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లకు ఆదేశించారు. అనంతరం సచివాలయం వారిగా ప్రతీ ఇంటినుండి చెత్త విభజన, సేకరణ ఎంత జరుగుతున్నదో, ఎన్ని ఇళ్ల వద్ద ఎరువును తయారు చేస్తున్నారని వివరాలను, ఒక్కరోజుకు ఏ యే చెత్త ఎంత ఉత్పత్తి అవుతున్నదీ, సూయజ్ ఫారంలో ఎంత డిపాజిట్ అయిందనే వివరాల నివేదికను సిద్ధం చేయవలసినదిగా అదనపు కమీషనరుకు ఆదేశించారు. అనంతరం నగరంలో ఎన్ని డంపర్ బిన్నులు, కాంపేక్టరు బిన్నులు, ట్విన్ బిన్నులు ఉన్నాయి? ఎన్ని రిపేరు చేసి ఉన్నాయి? ఎన్ని శిధిలావస్థలో ఉన్నాయి ఎన్ని తోపుడు బళ్ళు ఉన్నాయనే వివరాలను ఎగ్జెక్యూటివ్ ఇంజినీరు చిరంజీవిని కమీషనర్ అడిగితెలుసుకున్నారు. 6 నెలల క్రితం రిపేరు చేయించినవి మరలా రిపేరు స్థితికి వచ్చిన వాటిపై ఆరా తీశారు. వాటి వివరాలను నివేదిక రూపంలో వెంటనే అందించాలని ఎగ్జెక్యూటివ్ ఇంజినీరు చిరంజీవిని ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com